
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం - రాజమహేంద్రవరం
మీడియా సెల్ (ANUR)
THINK GREEN
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న నేషనల్ వెబినార్
పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ
తేదీ : 05-06-2021
సమయం : మ.03:00 సా.05.00 వరకు
ముఖ్య అతిథి
ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు
వైస్ ఛాన్సలర్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం
సభాధ్యక్షులు
ఆచార్య తుపాకుల అశోక్ గారు
రిజిస్ట్రార్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం
రాజమహేంద్రవరం
సంచాలకులు
డా. కె. రమణేశ్వరి
ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ
పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కీలకోపన్యాసం
డా. టి. పతంజలి శాస్త్రి గారు
ప్రముఖ పర్యావరణవేత్త, రాజమహేంద్రవరం
zoom
https://zoom.us/j/92043580987
YouTube
LIVE STREAMING
nannaya news tv
కానుగ చెట్లు
మోదుగ
పొగడ
దేవకాంచనం

# ఆదికవి నన్నయ యూనివర్సిటీ – రాజమహేంద్రవరం

**సంక్షిప్త నివేదిక**

## నేషనల్ వెబినార్

# పర్యావరణ వ్యవస్థ

# పునరుద్ధరణ

**తేది :- 05-06-2021 & సమయం :- మ. 03.00 నుండి సా. 05.00**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ మీడియా సెల్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యవరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 05.06.2021 తేదిన "పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ" అనే అంశంపై నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. ఈ వెబినార్ కు కన్వీనర్లుగా యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, మీడియా సెల్ కోఆర్డినేటర్ పి.ఆర్.ఓ ఆనంద్ వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. భూమిపై కొన్ని లక్షల జీవరాశుల తరువాత వచ్చిన మానవుడు అభివృద్ధి పేరుతో పర్యావరణ వినాసనానికి కారకుడు అవుతున్నాడని అన్నారు. కాంక్రీట్ జంగిల్లో, కాలుష్యం కోరల్లో జీవిస్తూ ప్రకృతి విపత్తులను ఎదుర్కొలేక అవస్థలు పాలవుతున్నారని తెలిపారు. ప్రకృతికి విరుద్ధం మానవుల క్రియలు ఇదే క్రమంలో కొనసాగితే భవిష్యత్ అంధకారమవుతుందని చెప్పారు. ఇప్పటికైన మెల్కొని పర్యావరణ హితంగా జీవించాలని, పర్యావరణ పరిరక్షణ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పర్యావరణానికి పెద్దపీత వేస్తుందని విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం, ఇంకుడు గుంటలు త్రవ్వించడం, బొటానికల్ గార్డెన్ ఏర్పాటుకు ప్రణాళికలు రుపొందించడంతో పాటు కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లో బయోడైవర్సిటీ పార్క్ అండ్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ శాఖతో ఎం.వో.యూ కుదుర్చుకున్నామని తెలిపారు. పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరించే విధంగా విశ్వవిద్యాలయం పని చేస్తుందని అందరూ దీనిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కీలకోపన్యాసకులుగా ప్రముఖ పర్యావరణవేత్త డా.టి.పతంజలిశాస్త్రి హాజరై ఉపన్యసించారు. కరోనా కారణంగా ఇటీవల మృతి చెందిన ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సుందర్ లాల్ బహుగుణ ను స్మరిస్తూ ఆయనకు నివాళులర్పించి ప్రసంగాన్ని ప్రారంభించారు. నదినదాలను, గిరులను దేవుళ్ళుగా, దేవతలుగా పూజించే భారతదేశంలోనే పర్యావరణానికి ఎక్కువ ముప్పువాటిలుతుందని అన్నారు. మానవులకు ఉండే హక్కులు నదులకు కూడా ఉంటాయని న్యూజిలాండ్ వంటి దేశాలను చట్టాలు చేసుకున్నాయని ఆయా దేశాలలోని పర్యావరణ పరిస్థితులను తెలియజేసారు. అర్టికల్ 51ఎ ద్వారా జీవావరణ వ్యవస్థను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. భారతదేశంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన చట్టాలు అధికంగా ఉన్నాయని వాటి అమలు పూర్తి స్థాయిలో జరగడం లేదని తెలిపారు. పర్యావరణ చట్టాలపై అవగాహన పెంచుకుంటు పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణకు పూనుకోవాలని చెప్పారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన ప్రాథమిక బాధ్యత మనందరిపై ఉందని దీనిలో యువత కీలక పాత్రను పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుపాకుల అశోక్, కన్వీనర్లు ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, పి.ఆర్.ఓ పి.ఆనంద్, ఈసీ మెంబర్ ఆచార్య కె.శ్రీరమేష్, అధ్యాపకులు డా.పద్మవతి, డా.తలారి వాసు, డా.శ్రీధర్, స్పృహ అలుమ్ని అసోసియేషన్ నందెపు నాగేంద్రకిషోర్, అధ్యాపకులు, విద్యార్థులు హాజరైయ్యారు.

నేషనల్ వెబినార్ ప్రోగ్రామ్ షీట్

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్

# పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ

## తేది :- 05-06-2021 & సమయం :- మ. 03.00 నుండి సా. 05.00

**WEBMASTER AKNU is inviting you to a scheduled Zoom meeting.**

**Topic: Weekend Viniyog "Hands-On Session on Amazon Web Services"**

**Time: Jun 5, 2021 06:30 PM India**

**Join Zoom Meeting**

**https://zoom.us/j/95006452146**

**Meeting ID: 950 0645 2146**

## తేది :- 19-05-2021 & సమయం :- ఉదయం 10.00 నుండి

వెబినార్ ఫోటో



వెబినార్ పేపర్ క్లిప్పింగ్స్ :-

# పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణకు పాటుపడదాం

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**05.06.21 (మీడియాసెల్)** పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణకు సమష్టిగా పాటుపడదామని, పర్యావరణ పరిరక్షణ మానవాళి అందరి బాధ్యత అని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ మీడియా సెల్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని "పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ" అనే అంశంపై నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. ఈ వెబినార్ కు కన్వీనర్లుగా యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, మీడియా సెల్ కోఆర్డినేటర్ పి.ఆర్.ఓ. పువ్వల ఆనంద్ వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. భూమిపై కొన్ని లక్షల జీవరాశుల తరువాత వచ్చిన మానవుడు అభివృద్ధి పేరుతో పర్యావరణ వినాశనానికి కారకుడు అవుతున్నాడని అన్నారు. కాంక్రీట్ జంగిల్లో, కాలుష్యం కోరల్లో జీవిస్తూ ప్రకృతి విపత్తులను ఎదుర్కొలేక అవస్థలు పాలవుతున్నారని తెలిపారు. ప్రకృతికి విరుద్ధం మానవుల క్రియలు ఇదే క్రమంలో కొనసాగితే భవిష్యత్ అంధకారమవుతుందని చెప్పారు. ఇప్పటికైన మేల్కొని పర్యావరణ హితంగా జీవించాలని, పర్యావరణ పరిరక్షణ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పర్యావరణానికి పెద్దపీఠ వేస్తుందని విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం, ఇంకుడు గుంటలు త్రవ్వించడం, బొటానికల్ గార్డెన్ ఏర్పాటుకు ప్రణాళికలు రుపొందించడంతో పాటు కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లో బయోడైవర్సిటీ పార్క్ అండ్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ శాఖతో ఎం.వో.యూ కుదుర్చుకున్నామని తెలిపారు. పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరించే విధంగా విశ్వవిద్యాలయం పని చేస్తుందని అందరూ దీనిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కీలకోపన్యాసకులుగా ప్రముఖ పర్యావరణవేత్త డా.తల్లావజల పతంజలిశాస్త్రి హాజరై ఉపన్యసించారు. కరోనా కారణంగా ఇటీవల మృతి చెందిన ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సుందర్ లాల్ బహుగుణను స్మరిస్తూ ఆయనకు నివాళులర్పించి ప్రసంగాన్ని ప్రారంభించారు. నదీనదాలను, గిరులను దేవుళ్ళుగా, దేవతలుగా పూజించే భారతదేశంలోనే పర్యావరణానికి ఎక్కువ ముప్పువాటిల్లుతుందని అన్నారు. మానవులకు ఉండే హక్కులు నదులకు కూడా ఉంటాయని న్యూజిలాండ్ వంటి దేశాలు చట్టాలు చేసుకున్నాయని ఆయన దేశాలలోని పర్యావరణ పరిస్థితులను తెలియజేశారు. ఆర్టికల్ 51ఎ ద్వారా జీవావరణ వ్యవస్థను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. భారతదేశంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన చట్టాలు అధికంగా ఉన్నాయని వాటి అమలు పూర్తి స్థాయిలో జరగడం లేదని తెలిపారు. పర్యావరణ చట్టాలపై అవగాహన పెంచుకుంటు పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణకు పూనుకోవాలని చెప్పారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన ప్రాథమిక బాధ్యత మనందరిపై ఉందని దీనిలో యువత కీలక పాత్రను పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుపాకుల అశోక్, కన్వీనర్లు ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, పి.ఆర్.ఓ పి.ఆనంద్, ఈసీ మెంబర్ ఆచార్య కె.శ్రీరమేష్, అధ్యాపకులు డా.పద్మావతి, డా.తలారి వాసు, డా.శ్రీధర్, స్పృహ అలుమ్ని అసోసియేషన్ సుంకర నాగేంద్రకిషోర్, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

epaper.eenadu.net

## పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణకు పాటుపడదాం: వీసీ

రాజానగరం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ మానవాళి బాధ్యత అని, దాని పునరుద్ధరణకు సమష్టిగా పాటుపడదామని నన్నయ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. 'పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ'పై వెబినార్ శనివారం నిర్వహించారు. విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్‌లో బయో డైవర్సిటీ పార్క్ అండ్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ శాఖతో ఎంవోయూ కుదుర్చుకున్నామన్నారు. పర్యావరణ వేత్త టి.పతంజలి శాస్త్రి ఉపన్యసించారు.

Date : 06/06/2021 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 06

**పర్యావరణ దినోత్సవ సందర్భంగా మీడియా సెల్ నిర్వహించిన పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ <u>వెబినార్ కు సహకరించిన అందరికి ధన్యవాదాలు</u>**

**పువ్వల ఆనంద్, పి.ఆర్.ఓ**

**కో.ఆర్డినేటర్ – మీడియా సెల్**

**ఆదికవి నన్నయ యూనివర్సిటీ**

**9701293231, 709 300 9120**

**pro@aknu.edu.in, anandanurpro@gmail.com,**